


# వర్షం కురిసిన రాత్రి

కొండూరి భార్గవి

రైలు స్టేషనులోకి వచ్చి ఆగింది. ఇంకా కూతవేస్తూనే వుంది. బయలుదేరటానికి అన్నట్టు. స్టేషనంతా నిర్మానుష్యంగా వుంది. ఆగిన రైల్లోంచే యిద్దరు, ముగ్గురు దిగారు. పేరుకి స్టేషనేగానీ, ఏమీ కట్టినట్టుగా కనిపించటంలేదు. బహుశా కంట్రాక్ట్ తీసుకున్న ప్రదేశమేమో!

ఎదురుగుండా షెడ్ లాటిది వుంది. జనం దిగుతూండగానే రైలు బోరున కేకవేస్తూ బయలుదేరింది. చక్రవర్తి

స్టేషనువంక ఒకసారి కలయచూశాడు. జడలు విరబోసుకున్నట్టుగా వుంది మర్రి చెట్టు. రివ్వుమని గాలి శబ్దంచేస్తూ వీస్తోంది.

దిగినవాళ్ళు ఒకరికొకరు తెలియక పోయినా ఒకటిగా చేరి మాట్లాడు కుంటున్నారు.

"బాబూ! మీ రెక్కడికి వెళ్ళాలి?" అన్నాడు ఒకతను.

"సీతాపురం," అన్నాడు చక్రవర్తి.

"అబ్బా! చాలా దూరమే వెళ్ళాలి."

"మీరు!"

"గోపాలపురం వెళ్ళాలి బాబూ."

"ఎంత దూరం?"

"రెండు మూడు మైళ్ళ దూరం యిక్కడినుంచి."

ముగ్గురిలో ఒకతను "తెల్లారుగట్లే బయలుదేరితే బాగుంటుంది. రాత్రికి యిక్కడ చెట్టుక్రింద పడుకుందాం!" అన్నాడు.

"నువ్వొత్తి పిరికివాడిలా వున్నావు. ఇక్కడ చలిలో వణికేబదులు కబుర్లు చెప్పుకుంటూ పోతేనే బాగుంటుంది," అన్నాడు మరొకతను.

చక్రవర్తి వీళ్ళ మాటలు వింటున్నాడు.

"ఏం బాబూ! వుంటారా! వస్తారా!"

"పదండి, నేనూ వస్తాను."

అందరూ బయలుదేరారు

చీకటిగా వున్నా ఆకాశంలో చంద్రుడు గూడు కట్టాడు. నక్షత్రాలు సన్నగా మినుకుమినుకు మంటున్నాయి. చుట్టూ ముళ్ళదుబ్బులూ, పిచ్చిచెట్లూ వున్నాయి. మధ్యన మనుషులు నడిచి మెత్తబడ్డట్టుంది దోవ.

గబగబా నడుస్తున్నారు. కాసేపటి వరకూ ఎవరూ మాట్లాడలేదు.

"మీరు కొత్తగా వచ్చారా, బాబూ!"

"కాదు. ఏం?"

"ఏం లేదు. కొత్తవారిలా పరీక్షగా చూస్తూంటే అడిగాను." ఒకతను అన్నాడు.

"పాత వాడినే కానీ, చాలా ఏళ్ళ తరవాత వచ్చాను," అన్నాడు చక్రవర్తి.

"మేము ఒకళ్ళ కొకళ్ళు తెలియని వాళ్ళం. పొరుగువూళ్ళకి పనులమీద చుట్టాల యిళ్ళకి వెళ్ళాము."

"అట్లాగా!"

"అయితే! ఒకటుంది బాబూ! యిట్లాంటి ప్రదేశాల్లో భేదభావం వుండదు అంతా ఒక యింటివారిలా వుంటాము."

"బాగుంది."

మళ్ళీ మౌనం. వేగంగా నడుస్తూనే వున్నారు.

"ఇంకా ఎంతదూరం నడవాలి?"

"అప్పుడే ఎక్కడయింది బాబూ!"

"మరి!"

"ఇంకొక మైలు దాటగానే మా వూరి కెళ్ళే దోవ వస్తూంది. అక్కడే అడ్డ

దోవనుంచి వెళితే మీ రెళ్ళే వూరు వస్తుంది."

వాళ్ళు మాట్లాడుకుంటూంటే వింటూ నడుస్తున్నాడు చక్రవర్తి. కొంత సేపటికి ఒక ప్రదేశానికి వచ్చారు. అక్కడ మూడు దారులు వున్నాయి.

"బాబూ! యిక మాకు సెలవిప్పిస్తారా!" అన్నారు వినయంగా.

"ఇక్కడినుంచేనా మీరు వెళ్ళేది."

"అవును బాబూ! కుడివైపు బాట వెంట తిన్నగా వెళ్ళి ఎడంవైపు మలుపు తిరిగి వెళ్ళండి. కొంత దూరంలో యిళ్ళు కనిపిస్తాయి. అదే సీతాపురం."

"అంతేనా! మధ్యలో గుర్తు కేమన్నా వున్నాయా!" ప్రశ్నించాడు.

"ఎందుకు లేవూ! పెద్ద మర్రిచెట్టు, దాని దగ్గరే పాడుపడ్డ గుడి వున్నాయి. ఎట్లా వెళతారో ఏమో! అసలే చీకటిగా వుంది. అందులో ఒంటరిగా వెళ్లాలి."

"ఫరవాలేదు లెండి. వెళ్ళగలను."

చక్రవర్తి తన బాటవెంట బయలు దేరాడు. వాళ్ళొక అయిదు నిమిషాలు నించుని "ఇక మమ్మల్ని వెళ్ళమంటారా!" కేకవేశారు.

"జాగ్రత్త బాబూ!" అన్నాడు మరొకతను.

"అలాగే! అలాగే" చక్రవర్తి చెయివూపాడు.

అనుకోని ప్రయాణం యిది. బామ్మకి బాగాలేదు అని తాతయ్యే ఉత్తరం ముక్క రాశాడు. రాసినది చదివిన వెంటనే రమ్మన్నాడుకూడా. అన్నయ్యా, వదినా అందరూ కలిసి తమ తరఫున కూడా తననే వెళ్ళమన్నారు.

నాన్నా, అమ్మా యాత్రకి వెళ్లారు. తప్పుతుందా మరి. అందులోనూ తనకి పల్లె వాతావరణం చూడాలని చాలా కాలంగా కోరికగా వుంది చిన్నతనంలో రావటం. మళ్ళీ యిదే రావటం. పగటి పూట వచ్చుంటే బాగుండేది. ఏర్ బ్యాగ్ బరువుగా వుంది. భుజమంతా ఒకటే నెప్పి. బ్యాగ్‌ని రెండోభుజానికి తగిలించుకున్నాడు.

ఒక క్షణం నించుని వెనక్కి చూశాడు. పాములా మెలికలు తిరిగి, తిన్నగా వున్న బాటని చూశాడు. దూరంగా కీచురాళ్ళ శబ్దం. ఆకుల గలగలలు చల్లగా వీచే గాలి. మచ్చుకైనా మనిషి జాడ కనిపించటంలేదు.

నడక వేగాన్ని యింకా పెంచాడు. ఆకాశం మబ్బులతో నిండి కురవటానికి సిద్ధంగా వుంది. వాన రాకడ ప్రాణం పోకడ తెలవదు

వర్షం మొదలయింది.

పొడిగావున్న నేల మెత్తగా తడిసింది. అతని ప్యాంటు, చొక్కా తడిసి ముద్దయాయి. చుట్టూ చూశాడు, నిలబడటానికి అనువయిన ప్రదేశం కోసం. వర్షం మరింత ఎక్కువయి ఎడాపెడా

కొడుతున్నట్టుగా కురుస్తోంది. దానికి గాలి తోడై అటూయిటూ వూపేస్తోంది.

ఇక నడవటం అసాధ్యం. దారికూడా కనిపించడంలేదు. దారి తప్పాడంటే ఎటునుంచి ఎటుపోతాడో తనకే తెలి యదు. అసలే అపరిచిత ప్రదేశం.

మొహానికి చెయ్యి అడ్డంపెట్టుకు చూశాడు. దూరంగా దీపం వెలుగు కనిపించింది. ప్రాణం లేచివచ్చినట్లయి పరుగులాటి నడకతో అక్కడికి చేరుకున్నాడు.

పెళ్ళున వురుము, దానివెంట మెరుపు మెరిసింది. లీలగా ఒక్కసారి విరిగిన మండపం, పగిలిన గోడల మధ్యన పిచ్చి చెట్లు కనిపించాయి. మళ్ళీ చీకటి.

గుడి లోపల మూలగా వెలుగుతోంది దీపం. చక్రవర్తి గుడిలోపలికి వెళ్ళి వర్షం కురవని ప్రదేశంలో నించున్నాడు. ఇందాక వాళ్లు చెప్పిన గుడి యిదేనేమో! అయితే సీతాపురం దగ్గరలోనే వుందన్నమాట.

బ్యాగులోంచి తువాలు తీసి ఒళ్ళు తుడుచుకుంటూ లోపలివైపు పరిశీలనగా చూశాడు. నిర్మానుష్యమైన ఈ ప్రదేశంలో, అందులోనూ, యీ పాడుపడ్డ గుడిలో దీపం వెలుగుతుందేమిటి? బహుశాః ఎవరైనా నిలువ నీడలేని వారు వుంటున్నారేమో! తనకోసం అదృశ్యదేవత వెలిగించిందేమో!

చలి ఎముకలను కొరికివేస్తున్నట్టుంది. ముందు విరిగిన మెట్లమీదంతా ధారగా వాననీరు పడుతోంది

వర్షం తగ్గేంతవరకూ తనిట్లాగే వుండాలేమో! బయటికి చూస్తూ అనుకున్నాడు. వాన హోరులో ఎక్కడి నుంచో సన్నగా ఏడుస్తున్న శబ్దం. మధ్య మధ్యన వెక్కుతున్న శబ్దం,

చక్రవర్తి ఆశ్చర్యంగా చుట్టూ చూశాడు. ఎవరూ కనిపించలేదు.

"ఎవరక్కడ?" గట్టిగా కేక వేశాడు. అతని మాట గుడిలో మారు మోగింది. ఇంత అర్ధరాత్రివేళ యిక్కడి కెవరు వచ్చివుంటారు? విచిత్రంగా వుంది. అయినా చూస్తే ...అనుకుని నెమ్మదిగా అడుగులు వేస్తూ జాగ్రత్తగా మూల మూలా చూడ సాగాడు. ఒకచోటకి రాగానే ఏడుపు శబ్దం అధికంగా వినిపించి ఆగిపోయాడు చుట్టూ దట్టంగా బూజూ, సాలెగూళ్ళూ కట్టివున్నాయి.

సగం విరిగిన స్తంభం దగ్గరికి రాగానే ఆశ్చర్యంగా చూడసాగాడు. కొంత భయంతో గుండె వేగంగా కొట్టు కుంటుంది. శరీరం మీద వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి.

స్త్రీ బండమీద కూచుని తలని మోకాళ్ళమీద వంచుకుని ఏడుస్తోంది.

"ఎవరునువ్వు?" అడిగాడుచక్రవర్తి.

ఆమె తలఎత్తి చూసింది క్షణం




పాటు. చక్రవర్తి చూస్తున్నాడు ఆమె వైపు

"ఎవరయితే మీ కెందుకు?"

"ఎవరయితే నాకేం గానీ, ఆడపిల్లవి అర్ధరాత్రివేళ ఒంటరిగా, యిటు వంటి నిర్జన ప్రదేశంలో వుండటం శ్రేయస్కరంకాదు. అయినా! ఒంటిగా ఎట్లాగ వుంటున్నావో? ఈ చలిలో వుండవలసిన అవసరం నీకెందుకొచ్చిందో నాకు అర్థంకావటంలేదు."

"పాపం! నా గురించి చాలా బాధ పడుతున్నారుగానీ మీరెవరు?"

"ఎవరయితే నీకెందుకు? దారిని పోయేవాడిని."

ఆమెమాట ఆమెకే వప్పజెప్పి సమాధానం చెప్పాడు.

అప్పుచెప్పారు !" పక్కున నవ్వింది. చక్రవర్తి వింతగా చూశాడు. అంతకు ముందువరకు ఎందుకో ఏడ్చింది. మరి యింతలోనే నవ్వుంతోంది. చిత్రమైన మనిషిలాగుంది. మనసులో బాధ వుంటే ఎట్లా నవ్వగలుగుతూంది.

"ఏమిటట్లా గుడ్లప్పగించి చూస్తున్నారు ?"

"ఏంలేదు ? అంతలో నవ్వు, అంతలో ఏడుపు. నిర్జన ప్రదేశంలో నివాసం. నిన్ను చూస్తే..."

"భయంగా వుందా ! ఆశ్చర్యంగా వుందా! పిచ్చిదాన్ని అనుకుంటున్నారా!" నవ్వుతూనే ప్రశ్నించింది.

"ఏమో !" అయోమయంగా వేలితో తల గోక్కున్నాడు.

"అట్లా ఏమీ ఆలోచించకండి. నాకు ఎవరన్నా భయంలేదు."

"ఎందుకూ ?"

"నిండా తడిసినదానికి చలేమిటి ? నాకిలాంటి ప్రదేశాలంటే ఎంతో యిష్టం. అందుకే యివి నాకు నివాస ప్రదేశాలు."

"ఊఁ ! అట్లాగా !" తల పంకించాడు.

పచ్చటి ఛాయ. మొహాన ఎర్రటి బొట్టు. చేతుల నిండా ఎర్ర మట్టి గాజులు. ముదురు నీలిరంగు చీర ధరించింది. వయసు యిరవై వుంటుం ధైర్యం.

"ఏమి టాలోచిస్తున్నారు ?"

ఇంకా వర్షం కురుస్తూనే వుంది. జల ప్రళయం వచ్చి వూళ్ళని తుడిచిపెట్టేటే వుంది చూస్తూంటే.

"మిమ్మల్నే !"

"ఏమిటీ ?"

"ఎదురుగా మనిషిని పెట్టుకు పరధ్యాన మేమిటి?"

"ఏంలేదు ? నేను వచ్చేసరికి ఏడుస్తున్నావు ఎందుకు ?"

"మీకు చెప్పి ఏం లాభం?ఆరుస్తారా! తీరుస్తారా !"

"ఆర్చకున్నా, తీర్చకున్నా కనీసం సాటిమనిషిగా సలహా యివ్వటానికైనా ప్రయత్నిస్తాను "

ఆమె ముఖం విచారంగా మారింది. పొడుగాటి జడను ముందుకు వేసుకు త్రిప్పసాగింది ఆలోచిస్తూ.

ఈ అందాలరాసి వెనకున్న కథ ఏమిటో ? బాధ ఏమిటో ?

"అన్నట్టు అడగటం మరిచాను. నీ పేరు ?"

"దీప."

"బాగుంది." మనసులో అనుకుంటున్నట్టు పైకే అనేశాడు.

"ఏమిటి బాగుంట. నేనా ! పేరా !" పెదవులు బిగించి నవ్వుతూ అంది.

"రెండూను." తనూ నవ్వాడు.

వాన శబ్దం, గాలి హోరు.

"చెపుతానన్నావుగా చెప్పు."

"కరణం కామయ్యగారి దగ్గర గోపయ్య అనే పాలేరు పనిచేసేవాడు. అతని భార్య పసిగుడ్డుని అతనికి అప్ప గించి కన్ను మూసింది." ఆపి "వింటు న్నారా!"

"ఊఁ! చెప్పు."

"అనగనగా అనలేదని ఆలోచిస్తు న్నారా! అనగనగా అన్నవి అలాగే అంతమయాయి! ఇదీ అలాగే అంత మవుతుందేమోనని భయం."

"సర్లేగానీ! తరవాత ఏమయిందో చెప్పు."

"సరే! యిక ఆ పసిగుడ్డుని పెంచటం గోపయ్య వంతయింది. తల్లి లేని బిడ్డ కదా అని అతిగారాబంగా తల్లీ తండ్రీ తనే అయి పెంచసాగాడు. అంత పల్లెటూరిలో కూడా బడికి పంపి మంచీ మర్యాదలతో పాటూ చదువూ చెప్పిం చాడు."

"ఆఁ! తరవాత."

"విచ్చుకుంటున్న గులాబీ పూవుని చూస్తే అందరికీ ముచ్చటే. కొందరు దూరంనుంచి చూసి సంతోషిస్తారు. మరికొందరు వాసన చూసి నలిపి పడేద్దా మనుకుంటారు."

"ఇంతకీ! అసలు విషయం ఏమిటి?"

గోపయ్య కూతురిని చూస్తే అందరికీ [illegible] ఆమె అందం [illegible] నాలికలాగుండేది. ఆమె అందం చూస్తే కరణంగారి అబ్బాయికి ఆశ. అవకాశం కోసం కాచుకుకూచున్నాడు. కానీ!...

"కానీ! ఏమయింది" ఆత్రంగా అడిగాడు.

"ఆ గడుసుపిల్ల అతడిని ఎదిరిస్తూ అవకాశం కలగనీయకుండా జాగ్రత్త పడుతూ వచ్చింది. కానీ సమయం ఎప్పుడూ ఒకేలాగుండదు.

"ఒకనాటిసాయంత్రంపూట. చీకట్లు క్రమ్ముకతూండగా సరిగ్గా యీ మర్రి చెట్టు దగ్గరే పొలంనుంచి వస్తున్న ఆ పిల్లని అటకాయించాడు. అప్పుడు..." చెప్పటం ఆపి ఏడవసాగింది.

"ఏమయింది దీపా? చెప్పు" లాలనగా అడిగాడు.

"అప్పుడు అతను గులాబీని నలిపే కిరాతకుడిగా, శలబాన్ని మాడ్చే నిప్పులా విజృంభించ బోయాడు. ఎంత అరచి గీపెట్టినా వినే నాధుడు లేడు. వూరు దూరంగా వుంది."

"తరవాత."

"మానము పోయిందంటే స్త్రీకి మరణమే శరణ్యం. ఆ పిల్ల అబలలా బాధతో అరచింది భద్రకాళిగా మారింది. అతడిని దిక్కరిస్తూనే తనని తాను రక్షించుకోవాలి అనుకుని చివరికి తన ప్రాణం తానే తీసుకుంది. తీసుకున్నాను అనుకుంది."

"అనుమానమా !"

"ముగింపు సందిగ్ధంగా, సందేహం కలిగించేలాగుంది.'' అర్థంకానట్టుగా అన్నాడు.

"ముందే చెప్పాను కదా ! సామాన్యమయిన కథ. అన్నిటిలా మామూలుగా అంతమవుతుందేమోనని నాకు భయంగా వుందని.''

"అంటే ! నీ ఉద్దేశ్యం.'' ప్రశ్నార్థకంగా చూశాడు.

"నా జీవిత కథకి కొత్త ముగింపు కావాలి. అది నా కోరికని తీర్చి ఆత్మశాంతిని కలిగించాలి,'' అన్నది ఉద్వేగంగా.

చక్రవర్తి ఆలోచనలతో తికమక అవుతున్నాడు. ఏమి మాట్లాడుతున్నదో అన్నవిషయం ఆమెకి తెలుసో తెలవదో గానీ, తనకి మాత్రం అయోమయంగా వుంది, ఆమె తత్వం గమనిస్తున్నకొద్దీ.

"సలహా యిస్తానన్నారుగా! కనీసం నా కథకి ముగింపయినా చెప్పండి." సవాలు చేసినట్లు అంది.

"తప్పదంటావా !"

"ఊహుఁ ! తప్పదు. మీరు చెప్పే దాన్నిబట్టి నా యీ ఒంటరి, నిరాశామయ జీవితానికి కొత్తబాట వెతుక్కుంటాను."

ఆసక్తిగా సద్దుకుని కూచుంది.

న్నావు కదా !"

కాసేపు, ఆలోచించి "లేదు. ఖచ్చితంగా ఓడిపోలేదు," అంది.

"అందుకని ధైర్యంచేసి భయపడకుండా నిలబడు. ఆదరంగా అందగా నిలిచేందుకు అందిచ్చిన చేతిని అందుకు ముందుకు సాగిపో. నీ తప్పు లేనప్పుడు ఎవరికీ భయపడ నవసరంగానీ, బెదరవలసిన అగత్యంగానీ లేదు కదా !" ధైర్యంచెప్పాడు.

"అంతేనంటారా !" సంతోషంగా అంది.

"ముమ్మాటికీ." ఖచ్చితంగా అన్నాడు.

"అయితే ! నేను ఎంతకాలమయినా సరే యిక్కడే ఎదురుచూస్తూంటాను."

"అదేమిటి ! వూళ్లోకి రావా !" ఆశ్చర్యంగా చూశాడు.

"రాను నాతో ఎవ్వరూ మాట్లాడరు." విచారంగా అంది.


"నేనున్నానుగా ! రా నావెంట." లేచి నుంచున్నాడు

బయట వర్షం పూర్తిగా తగ్గిపోయింది

ఇద్దరూ నడవడం మొదలు పెట్టారు.

"నిజంగా ! మీరు చాలా మంచివారు "

"అట్లాగా !"



ఇదుగో ఆ దగ్గడం కాస్త ఆపి
నీ కొచ్చిన జబ్బేమిటో చెప్పవయ్యా బాబూ!

"అవునుగానీ నా కోసం ఏ సహృదయులైనా వస్తారా !"

"తప్పకుండా ! విశ్వాసంతో ఎదురు చూడు."

ఆమె పట్టాల చప్పుడు. మెల్లగా వీచే గాలి శబ్దం.

చక్రవర్తి గబగబా నడుస్తూనే వున్నాడు. దాదాపు గుడిశలు దగ్గరి దాకా వచ్చాడు. వెనక్కి తిరిగి చూసే సరికి దీప లేదు.

తను తొందరగా వెళ్ళాలి అన్న ఆత్రంలో ఆమె సంగతి గమనించనే లేదు. వెనకాలే నెమ్మదిగా వస్తూందేమో! మళ్ళీ కొంత వెనక్కి వెళ్ళి.

"దీపా !" గట్టిగా రెండు మూడు సార్లు పిలిచాడు. సమాధానం రాలేదు. పొదమాటునుండి గలగల నవ్వువినిపించి అటు వైపు నడిచాడు

"దొంగా ! యిక్కడ కూచున్నావా ! రా."

"ఉహుం ! రాను. మీలా మనసారా ఎవరూ మాట్లాడరు."

"రమ్మంటూంటే ఏమిటా మొండితనం."

ఆమె చెయ్యిపట్టుకు లాగాడు.

దీప అతని చెయ్యివంక, తన చేతి వంక చూస్తూ "ఆదరంగా అందించిన చెయ్యిని ఆనందంగా అందుకోమన్నారు. మరి ! అందిచ్చిన చెయ్యి వెనక్కి తీసుకోరు కదూ !" అన్నది.

"దీపా !" దిమ్మెరపోయాడు.

ఆమె నిశ్చలంగా చూస్తూనే వుంది.

"నువ్వు నా మాటని అట్లా అర్థం చేసుకున్నావా ! నే నెవ్వరు ను వ్వెవరు? మనకేం పరిచయం వుందనీ."

"మనసులు కలవటానికి పరిచయము కావాలా ! వున్న పరిచయం చాలదా !''

"దీపా ! నీ కెవ్వరూ లేకపోయినా నాకున్నారు. వాళ్లకి చెప్పాల్సిన బాధ్యత నాకు లేదంటావా !''

"సరే ! చేతిలో చెయివేసి చెప్పండి. నా చెయ్యి వదలనని.''

చక్రవర్తి సందిగ్ధంలో పడ్డాడు. తనకి యిదెక్కడి పరీక్ష. తను ఎందుకని వచ్చాడు. ఎటువంటి పరిస్థితిలో చిక్కుకున్నాడు.

"అట్లాగే ! వదలను.'' ఆమె చేతిలో చెయ్యివేసాడు.

దీప దీర్ఘంగా నిట్టూర్చి "అబ్బ ! యిప్పుడెంతో తృప్తిగా, ఆనందంగా వుంది. నా కోసం ఒకరు, నా వారు వున్నారన్న ఆనందం నన్ను నిలువెల్లా పులకరింపచేస్తోంది.''

మరో చెయ్యికూడా అతనికిఅందించి లేచి నించుంది. చక్రవర్తి ఆమె మొహం లోని ఆనందాన్ని చూస్తూ "పిచ్చి దీప,'' అనుకున్నాడు. ఇద్దరూ నడక ప్రారంభించారు.

చూసి చాలాకాలమయినా సులభంగానే గుర్తుపట్టగలిగాడు ఇల్లు. చక్రవర్తి ఆమె చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు.

"నెప్పిగా వుంది. వదలండి చెయ్యి.''

"ఊహుం! వదలను. వెళ్ళిపోతావు ''

"వెళ్ళను బాబూ ! వదలండి.'' చెయ్యి విడిపించుకుంది.

వాటి పెంకుటిల్లు. ముందు చిన్న... లోపల పూలతోట. కొద్దిగా మసకగా కనిపిస్తోంది.

"తాతయ్యా !' గేటు తీసి లోపలికి వస్తూ కేకవేసాడు.

అక్కడే నిలచిన దీపని చూసి రమ్మన్నట్టు సైగ చేశాడు.

"నాకు భయంగా వుంది'' గుండె మీద చెయి వేసుకుంది.

అంతలో తలుపులు తెరచుకున్నాయి. పార్వతీశం చేతిలో లాంతరుతో బయటికి వస్తూ, "ఎవరూ !'' అన్నారు.

"నేను తాతయ్యా ! చక్రవర్తిని.'' అంటూ దీపచెయ్యి పట్టుకు లోపలికి గుంజాడు బలంగా.

గేటుదాటి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేనట్టుగా బిగుసుకున్నట్టుగా నించుండిపోయింది.

"నా అడుగు ముందుకు పడటంలేదు. ఆయనని చూస్తే భయంగా వుంది.'' బెదురుగా చూస్తూ అంది.

'మంచివాడు. ఆయన ఏమీఅనడులే!'

క్రింద కాళ్ళు వణుకుతూండగా శరీరమంతా ముచ్చెమటలుపోయసాగాయి దీపకి.

గాభరాగా "మీకు తెలవదు. నన్ని వాళకి వదలండి. రేపు కలుస్తాను.''

చెయ్యి విడిపించుకు గబగబా వెళ్ళిపోయింది.

చక్రవర్తి ఆశ్చర్యంగా దీప వెళ్ళిన

వాడు.

"ఏమిటిరా ! చీకట్లో నించుని ఎంతకీ రాలేదు.'' అడిగాడు పార్వతీశం

"దీపతో మాట్లాడాను తాతయ్యా ! ఎందుకోగానీ నిన్ను చూసి భయపడింది. ఎంత పిలిచినా రాలేదు.''

ఆయన ఒక్కసారిగా వెనక్కి తిరిగి "దీపతోనా !' ఆశ్చర్యంగా అన్నారు.

"నీకు తెలుసా !''

"తెలవకేమిటి ? రెండేళ్ళ క్రింతం వరకు గుళ్ళో మాలలు కట్టేది. ఇక్కడికి వచ్చేది ''

"మరి ! యిప్పుడేమయింది. రావటం లేదా !'' సందేహంగా అడిగాడు.

"ఉంటేగా ! రావటానికి !''

చక్రవర్తి జరిగినదంతా వివరంగా చెప్పాడు

"చక్రవర్తీ ! అది దీప కాదు, దెయ్యం. అందుకే గాయత్రిని వుపాసించే నన్ను చూసి దరిదాపులకు రాలేక పోయింది.''

"తాతయ్యా ! యిది నిజమేనా !'' పిడుగు మీదపడ్డట్టు అదిరిపడ్డాడు.

"నిజం. కోరికలు తీరకపోతే మళ్ళీ జన్మిస్తారు. బలవంతంగా మరణిస్తే కోర్కెలు తీరక దయ్యాలవుతారు.''

"అయితే ! దీప చెప్పిన కథంతా నిజమేనా !''

"నిజమే ! కరణం కొడుకు చేతిలో అతను చేసే అమానుషకృత్యానికి బలవకుండా వుండటానికి తనని తానే జడతో బిగించుకు బలయిపోయింది.

"కానీ దీపకి చాలా కాలంగా తన వారుగా ఒకరు వలచి రావాలి అనుకుంది. ప్రతిరోజూ నా దీవనలు అందుకు వెళ్లేది.

"తనకోరిక తీరేవరకూ ఆత్మశాంతి లేదని విలపించేదిట. ఒకరిద్దరు యువకులు ఆమెని చూసి, మాటలు విని భయపడి పారిపోయి వచ్చారు. ఇన్నాళ్లకు నువ్వు దీప కోరిక తీర్చావు.

"దీప యీ పల్లెకే దీపంలా గుండేది. పాపం ! నేనంటే ఎంతగానో అభిమాన పడే దీప నన్ను చూసి పారిపోవటం. నాకు విచారంగా వుంది. "చెప్పి బాధగా నిట్టూర్చారు.

ఆయన మాటలను వూపిరి బిగబట్టి వింటున్న చక్రవర్తి శరీరం గగుర్పాటు చెందింది.

కళ్ళకి కొట్టినట్టుగా కనిపించే ఆమె రూపాన్ని మరువలేక, జరిగినది అబద్ధమని నమ్మలేకపోతున్నాడు.

కానీ తనకి తెలిసినా, తెలవకపోయినా అమాయకురాలైన బేల, దీప ఆత్మకి శాంతి కలిగించినందుకు తృప్తిగా నిట్టూర్చాడు.